నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్

## నారాయణపేట

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES




బీఆర్ఎస్‌లో చేరిన వారితో క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# ఆమెదే పైచేయి..

## ఉమ్మడి జిల్లాలో 15,28,661 మంది మహిళా ఓటర్లు

- మొత్తం 30,53,863 మంది..
- పెరిగిన ఓటర్లు.. వనపర్తిలో అత్యధికం
- ఐదేండ్లలో పెరిగిన సంఖ్య 93 వేలు
- గతానికిమించి పోలింగ్ బూత్‌ల ఏర్పాటు
- ఫలితమిచ్చిన ఓటరు నమోదు
- ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు

ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను వెల్లడించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30,53,863 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 15,28,661 మంది, పురుషులు 15,25,132 మందితోపాటు ట్రాన్స్‌జెండర్లు 69 మంది ఉన్నారు. 18 ఏండ్లు నిండిన వారంతా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడంతో ఐదేండ్లతో పోలిస్తే వారి సంఖ్య 93 వేల వరకు పెరిగింది. వనపర్తి నియోజకవర్గంలో అత్యధికంగా 2,65,622 మంది ఉండగా.. జడ్చర్లలో అత్యల్పంగా 2,12,395 మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు నమోదు కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడంతో ఫలితమిచ్చాయి. అలాగే గతానికిమించి పోలింగ్ బూతులు ఏర్పాటయ్యాయి. ఇబ్బందులు తలెత్తకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈవీఎంలపై అవగాహన కల్పించారు. పోలింగ్‌కు సరిగ్గా 48 రోజుల సమయం ఉండడంతో ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల నియమావళిని కలెక్టర్లు వివరించారు. రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, తనిఖీ బృందాలు చెకింగ్ ప్రారంభించాయి. నగదు, మద్యం తరలించకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాయి.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- ఉమ్మడి జిల్లాలో చెక్‌పోస్టుల ఏర్పాటు
- సరిహద్దులో నిఘా ముమ్మరం
- ఎన్నికల ఏర్పాట్లలో అధికారుల బిజీ


సెంటర్ స్ప్రెడ్‌లో..


### నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

| నియోజకవర్గం | పురుషులు | స్త్రీలు | ఇతరులు | మొత్తం |
|---|---|---|---|---|
| నారాయణపేట | 1,12,697 | 1,14,668 | 2 | 2,27,367 |
| మహబూబ్‌నగర్ | 1,21,397 | 1,21,960 | 10 | 2,43,367 |
| జడ్చర్ల | 1,06,922 | 1,05,469 | 4 | 2,12,395 |
| దేవరకద్ర | 1,13,528 | 1,14,556 | 0 | 2,28,084 |
| మక్తల్ | 1,17,576 | 1,21,009 | 1 | 2,38,586 |
| వనపర్తి | 1,32,971 | 1,32,644 | 7 | 2,65,622 |
| గద్వాల | 1,24,763 | 1,29,096 | 10 | 2,53,869 |
| అలంపూర్ | 1,16,989 | 1,19,080 | 7 | 2,36,076 |
| నాగర్‌కర్నూల్ | 1,12,657 | 1,11,971 | 3 | 2,24,631 |
| అచ్చంపేట | 1,17,393 | 1,13, 250 | 2 | 2,33,565 |
| కల్వకుర్తి | 1,17,393 | 1,13,250 | 7 | 2,30,650 |
| కొల్లాపూర్ | 1,16,975 | 1,12,420 | 4 | 2,29,399 |
| కొడంగల్ | 1,14,140 | 1,16,099 | 12 | 2,30,251 |
| **మొత్తం** | **15,25,132** | **15,28,661** | **69** | **30,53,863** |





# కుట్రదారులతో అప్రమత్తంగా ఉండాలి

- అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు
- 'పాలమూరు'తో సస్యశ్యామలం
- ప్రజలంతా సంతోషంగా ఉన్నారు
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- బీఆర్ఎస్‌లో చేరిన 70 మంది బీజేపీ నాయకులు


8



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# ఆరు గ్యారెంటీలతో మోసం

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. ఇచ్చేది లేదు
- అభివృద్ధిని విస్మరించిన వారికి ఓటడిగే హక్కు ఎక్కడిది?
- మోసపూరిత నాయకులను తరిమికొట్టాలి
- 18న సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలిరావాలి
- కార్యకర్తల సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


8




బీఆర్ఎస్‌లో చేరిన పేట నాయకులతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

# భారీ మెజార్టీని అందించాలి

- తొమ్మిదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశాం
- కొత్త, పాత నాయకులు పార్టీ కోసం పనిచేయాలి
- ప్రగతిని చూసి కారెక్కుతున్న వివిధ పార్టీల నేతలు
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- బీఆర్ఎస్ పార్టీలో చేరిన 300 మంది నాయకులు


8


# ఎమ్మెల్యే ఆలకే మా ఓటు

- చిరకాల కోరిక నెరవేరుస్తున్న సర్కారు
- బతికున్నంత వరకు సీఎం కేసీఆర్‌కే మద్దతు
- గ్రామస్తులమంతా బీఆర్ఎస్ వైపే..
- ఏకగ్రీవ తీర్మానం చేసిన కొత్తకోట మండలం పాతజంగమాయపల్లి వాసులు


8



బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని తీర్మానం చేస్తున్న పాతజంగమాయపల్లి గ్రామస్తులు